
# ఒక ఆత్మ కథ

ఆకుమళ్ళ పద్మరాజ్యలక్ష్మి



“ముందా కళ్లు తుడుచుకోండి” అంటూ వంశీ మధ్యలోనే ఆమె మాటలు త్రుంచేశాడు.

ఆమె కళ్లుతుడుచుకుని చెప్పసాగింది

“మా ఫ్రెండ్ పెళ్లికి అటెండయి తిరిగి మా ఊరెళ్లిపోదామని బస్ కోసం వెయిట్ చేస్తూంటే ఇద్దరు రౌడీలు నా వెంట పడ్డారండీ! వాళ్లని ఎలాగో తప్పించుకుని ఈ బిల్డింగ్ దగ్గరికొచ్చేసరికి మీరు దేవుడిలా కనిపించారు! నన్నాదుకున్నారు. థాంక్స్”

“దేవుడు” అన్న మాట ఆమె నోటి నుండి వినగానే అతను కాస్త ఇబ్బందిగా కదిలాడని ఆమె గమనించింది కాని మళ్లీ ఆమాటే మరిచిపోయింది.

ఆమే తిరిగి అంది -

“ఇవాళ రాత్రి మీ ఇంట్లో తల దాచుకోనివ్వండి. ఉదయమే వెళ్లిపోతాను - సారీ ఫర్ ది ట్రబుల్.”

అతడు నొచ్చుకుంటూ “దానికేముంది? ఇవాళ కాకపోతే రేపు కూడా ఉండండి! ఆ మర్నాడు వెళ్దురు గానీ” అన్నాడు

ఆమె తేరుకుంది.

“ఇంత ఇంట్లో మీరొక్కరే ఉంటున్నారా?” అనడిగింది- ఆ యిల్లు కాదు మేడ చాలా పెద్దది.

క్లుప్తంగా “అవును” అన్నాడు వంశీ! కాసేపు ఇద్దరూ మౌనంగా ఉన్నారు! అతనే మళ్లీ చెప్పాడు-“నా పేరు

రు. 1300 లు. మొదటి బహుమతి గెల్చుకున్న కథ




వంశీ ప్యాంటు జేబుల్లో చేతులుంచుకుని నడుస్తున్నాడు. తల వంచుకుని నడుస్తూన్న అతని ముఖం అలసటగా ఉంది. అతని లోపల ఎన్నో ఆలోచనలు సుడులు తిరుగుతున్నాయన్నట్లుగా అనిపిస్తున్నది

సాయం సంధ్య రాత్రిగా మారి రాత్రి అర్ధరాత్రిగా మారడానికి ఆయత్తమవుతున్నది. చీకటి చిక్కగా క్రమంగా అలుముకుంటోంది. ఆ అంధకారాన్ని చూస్తూంటే వంశీకి ఉల్లాసం రాసాగింది కాబోలు అలసట మరిచి చిన్నగా విజిల్ వేస్తూ నడవసాగాడు!

ఆ చిన్న లైబ్రరీకి సమీపంలో ఉన్న సిమెంట్ బెంచ్‌పై కూర్చుని పేంటు జేబులో చేయి దూర్చాడు. తీరా అలా చేశాక గుర్తుకొచ్చింది తను సిగరెట్లు మానేసి చాలా కాలమైందన్న విషయం తనకిపుడు సిగరెట్లంటే ఏమాత్రం పడదు కదా! అనుకుంటూ మళ్లీ ఆలోచనలకి ఉపక్రమించాడు. ఈసారి చిరాగ్గాకాక నిమ్మళంగా ఆలోచించసాగాడు!

"దెయ్యాలకొంప, దెయ్యాల కొంప అంటూ అందరూ తనని ఎందుకా అందమైన బిల్డింగ్‌లో ప్రాక్టీస్ పెట్టనివ్వరు? ఎందుకిలా లేనిపోని నమ్మకాలని, భయాలను పట్టుకుని వేళ్లాడతారు? తను ఇన్నాళ్లూ ఆ పెద్ద భవనం దగ్గరికెళ్లి, అందులో రాత్రి పూట కాసేపు విశ్రాంతి తీసుకుని వస్తున్నాడు కదా? తనకే నాడూ దయ్యమూ, గియ్యమూ. ..ఇలాంటివేమీ కనిపించలేదే?"

కాసేపటి తర్వాత మళ్లీ లేచి తన కిష్టమైన ఆ "బిల్డింగ్" వైపు నడిచాడు వంశీ ఆ మేడ అల్లంత దూరంలో ఉండగా బిల్డింగ్ దగ్గర చలికి వణికిపోతూ నిల్చుని ఉన్న ఒక స్త్రీమూర్తిని చూసి అతని కనుబొమలు విచిత్రంగా ముడిపడాయి

"ఎవరామె?" అతనికి కుతూహలం యెక్కువైంది

ఆమె ఎవరో తెలుసుకోవాలన్న కోరికతో ముందుకెళ్లమని లోపల ప్రోత్సాహం కలుగుతూవుంటే మరో ప్రక్క ఏదో బెరుకుతనం అతణ్ణి వెనక్కి లాగుతోంది! ఈలోగా ఎటుతిరిగీ అతని అడుగులు ముందుకే వెళ్లి ఆమెను సమీపించసాగాయి.

అతడామెని ఇంకా పూర్తిగా సమీపించకముందే అతన్ని చూసిన ఆమె పారిపోలేదు పైగా పరిగెత్తుతున్నట్లుగా అతన్ని ఎదురు సమీపించింది.

చూడగానే ఆకట్టుకునే సౌష్ఠవం ఆమెది. కాస్త బెరుకుని మరిచిపోయి వంశీ ఆమెని పరిశీలనగా చూశాడు ఆమె వీధిలైటు వెలుగులోకి వచ్చింది.

సన్నగా, పొడవుగా, తెల్లగా ఉంది ఆ అమ్మాయి. వయసు ఇరవై లోపే ఉంటుందేమో! లేతగా ఉంది మొహం అమాయకత్వం గోచరిస్తోంది. దేనికో భయపడుతున్నట్లుగా బెదురుచూపులు చూస్తోంది ఆమె పెదవులు కాస్త భయంతో వణుకుతున్నాయి!

"ఈ ఇల్లు మీదే అనుకుంటాను? దయచేసి నాకీ రాత్రి మీ ఇంట్లో ఆశ్రయమివ్వగలరా? ప్లీజ్...." అలా అంటూండగానే ఆమె కళ్లనుండి నీళ్లు కారుతూవుండగా దుఃఖాన్ని అపుకోబోయింది.

వంశీకి చాలా జాలేసింది!

"అరరె! ఏడ్వకండి. మీకేం భయం లేదు! రండి మేడ లోపలికి వెళ్దాం" అన్నాడు-అతను ముందు దారి తీస్తుండగా ఆమె అతని వెనుక నడిచింది.!

వంశీ ఆమెని ఒక గదిలోనికి తీసికెళ్లాడు ఆ గది చాలా పెద్దది. అందులో మూలగా ఉన్న మంచంపై ఆమెని కూర్చోమని చెప్పి తను అక్కడే ఉన్న కుర్చీలో కూర్చున్నాడు!

"అసలేమైందంటే...." నంటూ ఆమె సంకోచంగా మొదలెట్టింది.

వంశీ "మెడిసిన్" చేశాను. ఈ బిల్డింగ్‌లోనే ప్రాక్టీస్ పెట్టాలని నా ఉద్దేశం



"దెయ్యాల కథల" పోటీలో విజేత

# పరిచయం

ఆంధ్ర సచిత్ర వార పత్రిక "దెయ్యాల కథల" పోటీలో ప్రథమ బహుమతి రు. 1,300/-లు పొందిన కథ "ఒక ఆత్మ కథ" రచయిత్రి ఆకుమళ్ల, పద్మ రాజ్యలక్ష్మి (20) కలువబాల పాఠకులకు సుపరిచితురాలే! శ్రీ చదువుతున్నారు ఆంధ్ర సచిత్ర వారపత్రిక, యితర వార పత్రికలలో కూడా వీరి రచనలు ప్రచురింపబడ్డాయి రేడియోలో రెండు స్వీయ కవితలు, మూడు కథానికల ప్రసారం జరిగిందని తెలిపారు

కథలు వ్రాయడం, చదవడం పద్మరాజ్యలక్ష్మిగారి హాబీ రచయితలలో శ్రీ మల్లాది వెంకట కృష్ణమూర్తి, రచయిత్రులలో శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి, సినీ నాయకులలో శ్రీ ఎస్ పి బాలసుబ్రమణ్యం అన్నా తనకె అభిమానం అంటున్నారు

కానీ అందరూ ఇక్కడ వద్దంటున్నారు. ఛ్ఛ్."

అతను ఎం.బి.బి.యస్. చదివానని చెప్పగానే గౌరవంగా చూస్తూ కుతూహలంగా "ఎందుకని?" వద్దంటారు అని అడిగింది.

"మీకు దెయ్యాలంటే నమ్మకం ఉందా?" - టక్కున అన్నాడతను.

అతను అకస్మాత్తుగా వేసిన ఈ ప్రశ్నకి ఆమె ఉలిక్కిపడ్డది. బెదురుగా చూసింది.

ఆమె ఉలికిపాటు చూసి అతనిలో ఏదో అనుమానం మొదలైంది.

"ఏమో? నేనెపుడూ వాటి గురించి ఆలోచించలేదు. మరి."

"ఈ ఇంట్లో దెయ్యాలు తిరుగుతుంటాయని చాలా మంది నమ్మకం. అందుకే నన్నిక్కడ ప్రాక్టీస్ పెట్టొద్దంటున్నారు." అంటూ "నేను సిగరెట్ "వెలిగించుకుంటే మీకేమైనా అభ్యంతరమా?" అన్నాడు.

"వెలిగించుకుంటే" అన్న పదాన్ని నొక్కి పలుకుతూ.

"అబ్బే, లేదులెండి! మీ యిష్టం" అంది మర్యాదగా చూస్తూ.

## ఒక ఆత్మకథ

వంశీ వెంటనే ప్యాంటు జేబులోకి చేయి దూర్చుకున్నవాడల్లా టక్కున ఆగిపోతే ఆమె ప్రశ్నార్థకంగా చూసిందతని వేపు!

అతను చిరునవ్వుతో చెప్పాడు. "నేను సిగరెట్స్ మానేసి చాలా కాలమైంది." అని.

అతడు చిరునవ్వుతో అన్నా ఆ నవ్వులో ఏదో "వెలితి" తోచింది ఆమెకి! అది నవ్వులాంటిదే కాని నవ్వు కాదు.

"ఇంతకీ మీ పేరు చెప్పలేదు?" అన్నాడు.

"సుషమ."

"భయపడకండి. ఇది మీ సొంత ఇల్లే అనుకుని ఫ్రీగా ఉండండి. హాయిగా నిద్రపోండి. నేనా ప్రక్క గదిలో పడుకుంటాను. ఏమైనా అవసరం వస్తే పిలవండే! గుడ్‌నైట్" అని చెప్పేసి ప్రక్కగదిలోకి వెళ్లిపోయాడు అతను.

వెళ్లిపోతూ ఒకసారి వెనుదిరిగి ఆమె కాళ్లవైపు చూసినవాడల్లా తేలిగ్గా ఊపిరి పీల్చుకున్నాడు.

"అవును! ఈమె దెయ్యంకాదు. అలా లేదుమరి ఈ ఇంట్లో నాకు తప్ప మరొకరికి స్థానం లేదు." అనుకున్నాడు.

వెళ్లిపోతున్న అతని ముఖం చూస్తూ సుషమ "ఎంత తేటగా ఉందతని ముఖం?" అనుకుంది.

ఆమే గనక ఆ క్షణంలో అతనిలాగే అతని కాళ్లవైపు చూసి ఉంటే భయంతో అక్కడికక్కడే గుండె ఆగి మరణించేది లేదా కెవ్వున కేకవేసి మూర్ఛయినా పోయేది. కాని చూడలేదు. అతడు తనకి అండగా ఉన్నాడన్న ధైర్యంతో నిశ్చింతగా నిదురపోయింది.

ఉదయమవుతూనే బద్ధకంగా లేచింది. ఒళ్లు విరుచుకుంటూ ఆవలించింది. ధైర్యంగా నడిచి ప్రక్క గదిలోనికొచ్చింది.

అతను కనిపించలేదు. గది అంతా ఖాళీగా ఉంది. ఆ బిల్డింగ్ అంతా కొన్ని ఏళ్లుగా మనిషి సంచారం లేక సంస్కారం లేని ఇల్లులా ఉంది. ఒక్క నిమిషం ఆ వాతావరణానికి తట్టుకోలేకపోయింది.

ఏదైనా పనుండి త్వరగా వెళ్లిపోయాడేమో అతను అనుకుంటూ వెలుపలికొ


**Kurlopillo** తలగడలు




ఎ్రరుపైన కలల తలగడలు - ఆకట్టుకొనే రెండ రకాలు డ్రీమ్‌స్లమర్ మరియు కల్పన
మీ అగత్యమునకు అభిరుచికి తగినది

కర్ల్-ఆన్ పరుపులు తయారించువారిచే

**కర్నాటక కన్స్యూమర్స్ ప్రొడక్ట్స్ లి:**
ఏరియా సేల్స్ ఆఫీసు మరియు షోరూము: 3.4.709
నారాయణగూడ, హైదరాబాదు - 27, ఫో: 66561:, 1.2.524/3 సాగర్‌వ్యూ
దోమలగూడ, హైదరాబాదు — 29, ఫో: 234560; 25-31-3, వాడపిర,
విశాఖపట్నం - 1, ఫో: 65448; 10/5/138 A6, టి.కె. వీధి, తిరుపతి - 1, ఫో: 22235

## ఆంధ్ర సచిత్ర వారపత్రిక

## రు. 1300; రు. 1000; రు. 700;లు గెలుచుకున్న కథలు

"దెయ్యాల కథల పోటీ"కి 484 కథలందాయి ! వస్తువు కొత్తది కనుక రచయితలంతా ఉత్సాహంగా పాల్గొన్నారు ! మొదటి "వడపోత"లో 50 కథల పైచిలుకుగా ప్రచురణార్హమైన కథలు మిగిలాయి కాని అక్కడ నుంచి ప్రారంభమైంది అసలు ఇబ్బంది వీటి నుంచి పది కథలను ఎంపిక చేసే సరికి మహా కష్టమైపోయింది. చాలా తమాషా తమాషా కథలు వున్నాయి ! కొన్ని మాత్రం కేవలం భీభత్సం సృష్టించాయి- ఏది ఎమైనా రచయితలంతా (ఈ మాట ఉభయలింగమని రచయిత్రులు, రచయితలు అంటూ విడివిడిగా రాయనక్కరలేదని మా నమ్మకం) యీ కొత్త రకం కథల పోటీని జయప్రదం చేశారు

ఈ కథల పోటీలో మొదటి బహుమతి రు 1300 లు అతిసున్నితమైన కథ "ఒక ఆత్మ కథ" అన్నది గెల్చుకున్నది- వర్ధమాన రచయిత్రి కుమారి అకుమళ్ల పద్మారాజ్యలక్ష్మి శైలి, శిల్పం కూడా యింకా పండక పోయినా హృదయాలను "తాకే" యీ చిన్న కథ మా పాఠకులందరికీ అమితంగా నచ్చుతుందని ఆశిస్తున్నాము ! ద్వితీయ బహుమతి చూరగొన్న "ఆలోప్రాణం" అన్న కథని కళాకారులు మాత్రమే గాక అందరూ చదివి మెచ్చుతారు అనుకుంటున్నాము రు 1000 లు ద్వితీయ బహుమతి గెలుచుకున్న పై కథ- రచయిత పేరు శ్రీ పైడిముక్కల ఆనంద్ కుమార్ మూడవ బహుమతి రు 700 లు అందుకున్న కథ "చందనా ! చందనా " పంపినవారు 'విధాత'- అది వారి కలం పేరు అసలు నామధేయం యస్ యం ఎ అన్సారి

ఈ కథలు ప్రచురణ యీ సంచిక నుంచి ప్రారంభిస్తాము ఈ మూడు కథలు మాత్రమే గాక మరి కొన్ని కథలను కూడా ప్రచురణకోసం తీసుకుంటున్నాము- వాటిని కూడా వరుసగా పాఠకులకు అందించుతాము ఈ పోటీలో పాల్గొన్న 484 గురికి కూడా మా 'కృతజ్ఞతలు' బహుమతులందుకున్నవారికి - ప్రచురణార్హత పొందిన కథల రచయితలకి- అందరికీ యీ సందర్భంగా మా శుభాకాంక్షలు !

### ఆంధ్ర సచిత్ర వార పత్రిక 1989 దెయ్యాల కథల పోటీలో సాధారణ ప్రచురణకు ఎన్నికైన కథలు. వీటిని వీలువెంబడి రానున్న సంచికలలో వేస్తాము. అయితే యిదే వరుసలో కాదు

-ఎడిటర్

1) భూతం (భూతకాలం) 2) బంగారు నాణెం 3) అంతరాత్మ 4) ఆపరేషన్ ఆపరేషన్ అపెండిసైటిస్ 5) ఎవరు దెయ్యం? (నేనే దెయ్యాన్ని) 6) దారి తప్పిన మనుషులు 7) మూడో అమావాస్య 8) కన్నీటి శిధిలాలు 9) మంచి మిత్రులు (తొణికిన స్వప్నం) 10) కన్నె దెయ్యం (దయ్యమా! ఓ దెయ్యమా!) 11) అత్తయ్య సన్నిధి 12) మఱ్ఱిచెట్టు 13) సౌదామిని 14) జిన్ జిలామె 15) ఎవరీ విజేత? (చచ్చి సాధించాడు!) 16) మోహినీ కటాక్షం !

చ్చింది!

అలా ఆమేడ వదిలి నడుస్తూండగా దారిలో పాతస్నేహితురాలు విమల కనిపించింది! ఆశ్చర్యానందాలతో "అరె! విమలా మీరీవూళ్లోనే ఉంటున్నారా?" అంది.

విమల కూడా తేరుకుని స్నేహితురాల్ని గుర్తు పట్టి- "అవును! రా! రా! మా ఇంటికి పోదాం "అంటూ పిల్చుకుపోయింది!

చిన్నప్పుడు పదో తరగతిలో విడిపోయిన వాళ్లు అయిదేళ్ల తర్వాత తిరిగి ఇదే కలుసుకోవటం వాళ్లిద్దరూ!

సుషమ రౌడీలు వెంటపడిన విషయం చెబితే "నువ్వు ఊరికి వంటరిగా వెళ్లొద్దు, నేనో, మా నాన్నో వచ్చి రేపో, మాపో వదిలి పెడతాము అందాకా వుండు " అన్నది విమల.

ఎట్టకేలకు సాహసించి వంశీ విషయం కూడ సుషమ చెప్పబోతుండగా విమల రారా అంటూ షాపింగ్ కి బయలుదేరదీసింది

సాయంత్రమంతా షాపింగ్ చేసి రాత్రవుతుండగా ఇంటికొస్తుండగా సుషమ విమలకి వంశీ విషయం యిక ఉండబట్టక చెప్పేసింది

చెప్పి "ఓసారి అతన్ని బిల్డింగ్ దగ్గర కెళ్లి కలుసుకుని థాంక్స్ చెప్పి వెళదామేం" అన్నది

విమల సుషమని కాసేపు నిలువు గుడ్లేసుకుని చూస్తూ వుండిపోయింది - ఆమెకి తేరుకొనేసరికి చాలా సేపే పట్టింది.

దీపావళి దగ్గర పడుతూండటంతో అక్కడక్కడా టపాసులు కాల్చటం అప్పడే మొదలు పెట్టారు. గృహిణులు దీపాలు పెరిగిస్తున్నారు- ఆ వెలుగు నీడల మధ్య సుషమని బాగా చూస్తూ తేరుకున్నది విమల

కాసేపటికి అంది విమల -

"ఈరోజు నుంచే మొదలైంది లాగుంది బాణాసంచా కాల్చడం. ఇక ఇవ్వాల్టినుంచీ దీపావళి అయిపోయేదాకా అతన్ని చూడటం జరగని పని సుషమా" అన్నది రహస్యంగా అన్నట్లు.

అదేం "ఎందుకని?" ఆశ్చర్యంగా అడిగింది సుషమ !

"అతను ఈ చప్పుళ్లకి మిరుమిట్లకి దూరంగా ఉంటాడు వెలుగంటే భయం కదా?"

"ఏం. ఎందుకని? .ఆశ్చర్యంగా వుందే?"

విమల మాట్లాడలేదు. ఏదో అనుమానం ప్రవేశిస్తూండగా కాస్త భయంగా అడిగింది సుషమ."

"ఎందుకేమిటి? నీకింకా అర్థం కాలేదా? అతను మనిషి కాడే తల్లీ! ప్రేతాత్మ."

సుషమ కెవ్వున అరిచింది - మూర్ఛపోయేదే కాని తమాయించుకుంది.

"ఏ .ఏమిటి? నువ్వు. నువ్వు చెప్పేది నిజమా?"అంది అదురుతున్న పెదవులతో - స్నేహితురాలి దగ్గరకి జరుగుతూ...

# జై-కలలు



హిందీ చలనచిత్ర రంగంలో శ్రీదేవి స్థానాన్ని అందుకోవాలనుకున్న జయప్రద ఆ స్థానాన్ని పొందలేదు సరికదా ఎప్పటికైనా పొందలేకపోతానా అని కలలు కంటోందట.

ఇంతవరకు బాగానే వుంది. కాని మీనా కుమారితో తనను పోల్చుకోవటమే అనేకమందిని బాధిస్తోందిట. మీనాకుమారెక్కడ, నువ్వెక్కడ అన్నా పట్టించుకునే స్థితిలో లేదట. ఆ విధంగా ఆనందపడుతోందేమో!

శ్రీకాంత్ నహతాతో చక్కర్లుకొట్టి అందరి నోళ్ళల్లో నాని చివరకు అతడి రెండో భార్యగా స్థిరపడిన జయప్రద తన భర్త సీతాపురితో తిరుగుళ్లు మొదలెట్టాడని అంటున్నా నమ్మటంలేదుట. తనతో తప్ప ఎవ్వరితో మొగుడు చక్కర్లు కొట్టడని నమ్మకమేమో! ప్చ్...!

## ఒక ఆత్మకథ

"భయపడకు సుషమా! నేను చెప్పింది నిజమే, కాని అతను చాలా మంచివాడు. నిజానికి చనిపోయి అయిదేళ్లు కావస్తూంది!" అంటూ వంశీ గురించి చెప్పసాగింది విమల -

"ఎంతో కష్టపడి మెడిసిన్ చదివాడు. ఆ బంగళాలో ప్రైవేట్‌గా పెద్ద ప్రాక్టీస్ పెట్టాలని అతనికి ఎంతగానో వుండేది." కాని అతని తల్లిదండ్రులు, స్నేహితులు అందరూ అది 'దయ్యాల కొంప' అన్నారు. అలా ముద్రపడిన బిల్డింగ్ కావటంచేత అతన్ని అందులో ప్రాక్టీస్ పెట్టొద్దని వారించేవారు పాపం.

"దయ్యాలు లేవు, భూతాలు లేవు. ఆ బిల్డింగ్ చాలా బావుంది. నేనో రాత్రి వెళ్లి అక్కడ దయ్యాలున్నాయేమో చూసి వస్తాను అనక ఆ బిల్డింగ్‌ని వదిలి పొరుగూరు పారిపోయిన ఓనర్స్‌ని సంప్రదించి కొనితీరుతాను అన్నాడట! అందులోనే ప్రాక్టీస్ పెడతాను అన్న పంతంతో అతను."

ఒకనాటి రాత్రి వంటరిగా ఆ బిల్డింగ్‌లోకి వెళ్లాడు.

అతని ఫ్రెండ్స్ అతణ్ణి ఈ పని నుంచి వారించాలనుకున్నారు. వారే దయ్యాల్లాగా వేషాలు వేసుకుని ఆ బిల్డింగ్‌లో అతనికి కనిపించి భయపెట్టారు.

దీంతో బిల్డింగ్‌లో దయ్యాలున్నాయని నిర్ధారించుకుని అక్కడ ప్రాక్టీస్ పెట్టే ఉద్దేశం అతను మానుకుంటాడని వాళ్లు ఆ ప్లాను వేసారు. కానీ దురదృష్ట వశాత్తూ దయ్యాల వేషాల్లోని ఫ్రెండ్స్‌ని ఆ చీకట్లో చూసి వంశీ షాక్ తిన్నాడు. ఆ భయంతో గుండె ఆగి మరణించాడు అక్కడే!

పాపం! మేలెంచితే కీడు వాటిల్లింది. ఈ అయిదేళ్లలో అతని ఆత్మ నీకే కాదు, చాలా మందికి కనిపించింది. అయితే అతను చాలా మంచివాడు. ఇప్పటికీ అతని మాటల్లో ఎంతో అమాయకత్వంతోపాటు స్నేహశీలత కూడా ఉంటుంది అంటారు అతను తటస్థపడితే నీలాగా చూసినవాళ్లు."

విమల చెప్పిన కథంతా విన్నాక సుషమలో కాస్త భయం తగ్గింది.

అయినా ఆమెకి ఇంకా పూర్తిగా గుండె దడ తగ్గలేదు. ఓ ప్రక్క అతన్ని తల్చుకుంటే జాలిగా కూడ వుంది. రాత్రి అంతా తాను తాను .... అనుకుంటే గుండె ఝల్లుమంటూంది!

"ఏం? ఇంకా అతన్ని కలుసుకోవాలనే అనుకుంటున్నావా?" విమల నవ్వుతూ ప్రశ్న వేసింది.

"అబ్బే...లేదు" లేదు పద పద! సుషమ అడుగులు వడి వడిగా వేసింది.

మరుసటి రోజు రాత్రి విమల కూడా సుషమతోపాటు బయలుదేరింది వాళ్ల ఊర్లో వదిలి రావటానికి!

బస్సు ఆ మేడ ముందు నుంచి తాపీగా వెళుతుండగా సుషమ వద్దనుకుంటూనే ఆ బిల్డింగ్ వైపు చూసిందల్లా అలాగే చూస్తూ వుండిపోయింది కాసేపు. మసక చీకటిలో కన్నీళ్లతో నిల్చుని ఉన్న వంశీ కనపడుతున్నాడు!

సుషమకి గుండెను ఎవరో పిండినట్లయింది!

అతనో ప్రేతాత్మ అనిపించలేదు. అతనింకా జీవమున్న తనలాంటి మనిషి అనుకుంది. వ్యత్యాసమే తోచలేదు! చిన్నపిల్లవాడిలా ఏడుస్తున్న ఆ "వంశీ"ని మాతృమూర్తిలా ఒక్కసారి గుండెల్లోకి తీసుకుని లాలించాలనిపించింది. - కాని బస్సు వేగం అందుకొని -

ఆమె కోరిక బలీయమవుతూండగానే ఆ బిల్డింగ్‌ని, ఆ రోడ్డుని దాటి వెళ్లిపోయింది!

"వంశీ! వంశీ!" ○

